# ఒక్కగంట

## శ్రీ ఘట్టి కృష్ణమూర్తి

టిఫిన్‌కి టైమయింది. షావుకారు నీలగిరి అప్పుడే నిద్రలేచి ఆవలించాడు. కళ్లు నుసుముకుంటూ గది నలుమైపులా కలియజూశాడు. గడియారం మూడుకొట్టింది. కడుపులో పేగులు కళవళంగా కూతలు పెట్టినయ్. అవును మరి, పదిగంటలకు తిన్న కూడారయె, ఎంతసేపని కడుపులో కాపరం జేస్తుంది? అందులోనూ యీ వేసవికాలంలో అన్నంతిని. ఇట్టే నడుం వాల్చి లేచేసరికే నకనక లాడిపోతుంది ప్రాణం. ఎందుకనో యివ్వాళ మెలకువ రావడం ఆలస్యమయింది. బహుశా రాత్రి నిద్రలేకపోవడంవల్ల కలిగిన బడలికచేతనే కావొచ్చు.

పంకజాక్షి మువ్వలచిందు మహిమ అటువంటిది - మానవుడైనవాడెవడికీ అక్కణ్ణించి కదిలిరా బుద్ధి పుట్టదు.

ఒక్క రాత్రేవిటి?- ఎన్నియుగాలైనా ఊపిరి తీసుకోకుండా అలా నిశ్చేష్టుడై కూర్చుని పోవలసిందే. వెర్రి వెంగళాయిలు చెప్పే వేదాంతాలకీ, ఆనంద రసానుభూతికీ యేవిటి సంబంధం?

నిజానికి షావుకారు పరమేశ్వరయ్య ఆనందం అనుభవించగల సమర్థుడు, 'నిబ్బరమైన గుండెకలవాడు 'రసికచక్రవర్తి.' అన్నా అతనియెడల అది వ్యర్థపదం కానేరదు.

అతడు చేసిన విందులకేమిగాని వీనుల విందులైన ఇలాటి సత్కాలక్షేపాలవల్లనే వచ్చిన వాళ్లంతా ఆనంద సాగరంలో తేలి తెప్పకట్టలై కొట్టుకుపోయారు. అతడు లక్షరూపాయలు ఖర్చుపెట్టి చేసిన పెళ్లంతా వొకయెత్తు, రాత్రి ఏర్పాటు గావించిన పంకజాక్షి నృత్యం వొకయెత్తూను- ఇప్పటికీ కళ్లల్లో మెదులుతున్నట్టున్నది.

తిన్నాదియ్యా, అదెంత వుండాకోరను కున్నావ్! మరొక్క రోజైనా యీవూళ్లో వుండమంటె, తెల్లారకట్ట రైలుకే టలాయించేసింది. కానీలే, సమయం దొరక్కపోతుందిట. ఇల్లు తయారైన తరువాత గృహప్రవేశానికి పిలిపించి, దానిసంగతేవిటో కనుక్కోలేక పోతేకదా!

కిటికీలోనించి బయటకు చూశాడు నీలగిరి. కూలీలంతా పనిపాటల్లో నిమగ్నులై వున్నారు. సున్నంబొచ్చె నెత్తినెట్టుకుని, నిచ్చెనమీంచి పైకెగబ్రాకుతోంది ఒక వడ్డెస్త్రీ. ఇప్పుడు నీలగిరికి మనసు మనసులోలేదు. ఎవర్ని చూడబోయినా పంకజాక్షిలాగే ప్రాణాలు తోరికేస్తున్నారు. శ్రమశక్తివల్ల బలిష్ఠమై కండలు తిరిగిన, ఆమె శరీరపు వంపుల్లోనించి అవ్యాజమైన లావణ్యరేఖలు లలిత లలితంగా, నీసల్లా తారట్లాడుతున్నట్టున్నయి. నీలగిరి నిశ్చేష్టుడైపోయాడు. ఇప్పుడు అతని మెదడులో చిందులు త్రొక్కుతున్నది పంకజాక్షి. బాహ్యప్రకృతిని మరొకలా లక్షించలేకపోతున్నాడు.

"ఈ మేడ ఎప్పుడు తయారౌతుందా?" అనే తహతహవల్ల గుండెలు కొట్టుకున్నయ్. పని అంతా మందకొడిగా జరుగుతున్నట్టు తోచిందతనికి. కూలీలసంఖ్య ఎక్కువ చేయించాలనీ, పగలనక, రాత్రనక నిర్విరామంగా పనిచేయించి వచ్చే వారంనాటికి గృహప్రవేశమై పంకజాక్షి నృత్యం యేర్పాటు చేయించాలని-ఇలాటివన్నీ ఒక్కక్షణంలో నిశ్చయం చేసుకున్నాడు నీలగిరి. కాఫీ అయిం తరువాత ఎవరిపని వారికి పురమాయించాలనుకున్నాడు. చివాల్న లేచివచ్చి సావిట్లో వున్న కుర్చీలో మేను వాల్చాడు.

ఫలహారం పూర్తయింది. కాఫీ నాలుగు గుక్కలు చప్పరించాడు. వేడివేడి వార్తలతో అప్పుడే పోస్టులో వచ్చిన పత్రిక తెరిచాడు చూదామని. అందులో అతడికొక పిడుగులాటి వార్త కనబడింది. అదిరిపడ్డాడు.

కాఫీ గ్లాసుబల్లమీద పెట్టి మరొకమారు చదువుకున్నాడు. తాను మొదట చదివింది యథార్థమే అయింది.

ఎంత విపరీతం! ఆరి పీళ్ళయిళ్లు వల్లకాల్లగానూ! ఈ గవర్నమెంటోళ్లకి ఏం పోయేకాల మొచ్చిందంట? అర్థమైన వాళ్లనీ దగ్గిర జేర్చడం, వాళ్లతో కితాబు తగిలించడమూను. లేకపోతే యేముంది చెప్పు?

"ఇదుగో చూడు, పద్దిగాడుటా, సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరయాట్ట. ఎక్కడో ఎవరో దొంగతనంగా బియ్యందాచేస్తే పట్టుకున్నాట్ట! నడమంత్రం ముండావాళ్లూ నడమంత్రం వుద్యోగాలూను" అన్నాడు ఆయన అర్ధాంగి మనోరమతో-

ఆమె తలుపున చేరగిలబడి తదేక దీక్షతో యేదో ఆలోచిస్తున్నట్టున్నది. తన మాట వినిపించుకున్నదో, లేదో- నీలగిరి తిరిగి ఇలా అన్నాడు. "ఎందుకూ కొఱగాని వెధవ-నలుగురూ పోగై యిక్కణ్ణించి వెళ్లగొడితే దేశాంతరం లేచిపోయిన చచ్చుపీనుగ సన్నాసికి గవర్నమెంటులో సి. ఐ. డి. ఉద్యోగంట! ఏముంది? నడిచేవాడూ నడిపించేవాడూ యిద్దరూ గుడ్డివాళ్లయినప్పుడు?" 'ఏమంటావ్' అన్నట్టు ఆమె వంక మరింత తీక్ష్ణంగా పరకాయించి చూశాడు.

ఆవిడ మౌనవ్రతానికి భంగమూ కలుగలేదు, ఈవార్త విన్నప్పుడు నీలగిరిలో కలిగిన సంచలనంలాటిదేదీ ఉదయించనూ లేదు ఆమెలో. ఈ విషయమై నీలగిరికే యొక్కువగా సంబంధం వుండడంవల్ల అతడు ఉలిక్కిపడ్డాడన్నా అర్థం వుంది కానీ, మధ్య ఆమె కెందుకూ లేనిపోని రభస?- అందుకే తన ఆలోచనలనించి మనసు మళ్లించుకో ప్రయత్నించలేదు మనోరమ. పూర్వంకంటే మరింత ఘాటైన పదజాలంకోసం వెతుక్కుంటున్నట్లున్నది.

కాఫీ తాగడం పూర్తయింది గ్లాసు బల్లమీద పెట్టి షాగోలు పుగాకు పాయలు తీసి బుజాన వేసుకుంటూ పేపరు చదవడంలోనే నిమగ్నుడైనాడు నీలగిరి. కాఫీతో వగరెక్కిన అతని జిహ్వకు, ఘాటైన చుట్టపొగ పుక్కిట పట్టేవరకూ శాంతి లభించే అవకాశం దొరికేట్టు కనబడ్డంలేదు. ఒకవంక ఈ వార్తలన్నీ చదువుతున్నకొద్దీ మరింత చిరాకు పుట్టుకొస్తోంది. వీటన్నిటి మధ్యా గజిబిజివ నలిగిపోతున్నాడు నీలగిరి-

మనోరమ-ఎంత సున్నితమైన పేరు? నాగరికత ఉట్టిపడుతోంది. అందుకు తగిన సౌశీల్యాది గుణాలు, వానికి సరిపడ్డ

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశి, రాజమండ్రి.

అందం, అభిమానం-అన్నీ ఆమెలో గూడు కట్టుకు వున్నయ్యను కుంటారు అంతాను. 'ఆమెది విచిత్రమైన ప్రకృతి' అని కూడా అంటూ వుంటారు. ఆమెకళ్లు ఎప్పుడూ యేదో అన్వేషిస్తూ ఆదుర్దాగా యెదురు తెన్నులు చూస్తున్నట్టుంటయ్. అట్టే హఠాత్తుగా చూసినవాళ్లు విభ్రాంతులై పోవలసిందే. అది ఆమె సహజగుణాల్లో వొకటని సమయం సందర్భం తెలిసినవాళ్ళను కుంటారు. ఈవిషయమై ఒక్కొక్కప్పుడు నీలగిరికూడా పప్పులో కాలు వయ్యడం కద్దు. ఆమెను సాకల్యంగా సైకలాజికల్ గా, అర్థం జేసుకున్నానని ఏమేమో యిష్టం వచ్చినట్టు వాగేస్తూ వుంటాడు.

ఇంతకీ ఆమె తిరిగి సమాధానం చెప్పలేదు. కనుక లంక పొగాకు లబ్బు ఎంత వరకున్నదో కనుక్కొగలుగుతున్నాడు, తద్వారాయింద్రియతృప్తి లభిస్తున్నదతనికి. కాని పేపర్ వంక చూస్తేమటుకు వెర్రిచిరాకెత్తుకొస్తోంది.

ఇలాటి తరుణంలో వినోద కాలక్షేపం లాటి దేదైనా దానంతటది ఏర్పాటైపోతే అతడు ఇవ్వన్నీ చిటికెలో మర్చిపోగలడు. అమితానందం అనుభవించగలడు. అందుకోసమే అతని అంతస్సు అతి పిపాసతో దిక్కులు వెతుక్కునే లేడిపిల్లలాగ లక్ష్యం తెలియకుండా యిటూ - అటూ పరుగెత్తుతోంది.

మనోరమ అక్కణ్ణించి కదిలి కాళీ అయిన కాఫీ గ్లాసు తీసుకుని చరాల్న లోపలకు వెళిపోయింది.

అయినా నీలగిరి మనసుకు నిబ్బరంలేదు. జుంజారకట్టలా కొలవలసిన చుట్ట కొడికడుతోంది ఎందుకనో...

మరోకసారి అగ్గిపుల్లగీసి వెలిగించాడు. మొహం ఊర్ధ్వంగా తిప్పి పొగపీల్చి వదులుతున్నాడు.

ఆ విడ తాచు పాములా మరెప్పుడు బుస్సున బయటకు వస్తుందోనని అనుకున్నప్పుడల్లా గుండెలవేగం హెచ్చుతూంది. ఆ ముభావంలోనే అనంతమైన హాలాహలం కరుడుగట్టి కరగడానికి సిద్ధంగా వున్నదని నీలగిరికి తెలిసినంతగా తదితరులకు ఏం తెలుస్తుంది మరి?

ఎందుకనో పొద్దుణ్ణించీ యిదే వరస- అన్ని పనులూ అదను కనిపెట్టి చేసుకుపోతుందిగానీ, పెదవి విప్పి మాటాడదు. తనకుతానై పలకరిస్తే అభిమానమెంత-మళ్లీ?

అసలు రాత్రి పంకజాక్షి నృత్యానికి ఆమెనుకూడా తీసుకుపోవడంతోనే కొంప మీది కితిప్పలు వచ్చిపడింది. తన మానాన తనువెళ్లి కిక్కురుమనకుండా తిరిగివస్తేయూ మూతి బిగింపులూ మెటికల చిటపటలూ వుండేవి కావేమో...

అయినా అది తనకు మర్యాదా? సావుకారు పరమేశ్వరయ్య స్వయంగా వచ్చి ఆహ్వానించినప్పుడు ఒంటెమల్లే తనొక్కడూ వెడితేమటుకు అదేమంత బాగుంటుంది? "రేపు తన గృహ ప్రవేశానికి వాళ్లందరూ రావద్దూ? పంకజాక్షి నృత్యం చూసి తమ ఆనందలో పాలుపంచుకోవద్దూ" అనుకున్నాడేగాని, మరి యీ గుగ్గిలం యిలా పొగరాజుకుందని తనకేం తెలుసు?

తను ముందు వరసలో కూర్చోవడమే తప్పైందట. ఆనందంతో అందరితో పాటు నవ్వుతూ వేలుతో యిష్టం వచ్చినట్టు కేరింతాలు కొట్టడం అంతకంటే మహాపరాధం! అంతా అయిం తరవాత సంతోషంపట్టలేక పంకజాక్షికి పది వరహాలిచ్చి రావడం- ఇదంతా క్షమార్హం కాని నేరం-

వట్టి బలహీనత, కుర్రతనం కాకపోతే మరేమిటి? ఎవరి ఖర్మం వాళ్లది - దానికి తనేం జేస్తాడు?

ఈ గందరగోళంలో అసలు తను అనుకున్న సంగతి మర్చిపోతున్నాడు. 'అందరికీ అన్ని పనులూ బదలాయించి దానిసంగతేదో త్వరగా ఆలోచించటం అన్నిటికన్నా ముఖ్యం.

అందుకనే-తొందరగా అవతలకు పడిపోయే తలంపుతోనే-నీలగిరి నిమిషాలు లెక్కపెట్టుకుంటూ పేపరు పేజీలు తిప్పేస్తున్నాడు.

అంతరంగంలో యెంత ఆదుర్దావున్నా అంతకంటే పెనవేసుకుపోయిన కొన్ని బలహీనతలవలన అనుకున్నది అనుకున్నట్టు నెరవేర్చుకోలేరు. అలాటి అవాంతరమే నీలగిరికీ వచ్చి పడిందిప్పుడు-

"హరిహరీ నారాయో... దేవ నారాయో

కరుణించి మమ్మేలు...కమలా లోచనుడా!...వీధిగుమ్మంలో నిల్చుని అదే పనిగా బొబ్బలు పెడుతున్నాడెవడో ముష్టివాడు. కళ్లు సరిగా కనుపించవు కావున్ను లేకపోతే అపస్నం వేళ్ల కుర్రవాడి ఆసరా అతడికెందుకూ? వాడు కర్ర పుచ్చుకు తీసుకువస్తుంటే అడుగడుక్కూ తడుముకుంటూ అగాధంలోకి దించుకుపోతున్నట్టుగా ముందుకు నడిచి వస్తున్నాడు. ఎవడో పాపం! గుడ్డితనం పూర్తిగా



అతడి నేత్రాలను ఆక్రమించక పోయినా కనుపాపలు తెల్లగా వుండడంవల్ల పొరలు కమ్మైనా వుండవచ్చు. కారణం ఏదైతే నేం—అతడీ ప్రపంచం చూడలేదు.

గుండెలుదాటిన ఆ పొడుగాటిగడ్డంలో బరుసెక్కని వెంట్రుకే లేదు. ఎన్నడైనా సంస్కారమంటూ వుంటేగా? చీపురు పుడకల్లాగా నిక్కపొడిచుకుని నేల చూస్తున్నయ్.

గచ్చపొదలాగా అత లేవిటి? దారే పోతూంటే చీదరించుకుని చీకాకు పడని వాళ్లేలేరు. ఎక్కణ్ణించో మాట వినబడుతోందన్న మాటేగానీ మొహమంతా మరుగు పడిపోయింది జీబులతో కప్పెట్టినట్టు.

అతడీ ప్రపంచంలో యెవర్ని ఉద్ధరిద్దామనో...ముష్టెత్తుకుని ఇంకా బ్రతికి బట్ట కట్టాలనుకోవడం...

“హరిహరీ నారాయా...” అరి పీడిల్లు వల్లకాదుగానూ, ఈ వోపికంతా యెక్కణ్ణించి వచ్చిందో...

ఈ కేకలతో నీలగిరికి నసాళం అంటుకుంది.

అసమర్థతా, ఆవేశం రెండూ యేకమైనప్పుడు మనిషిలో బలహీనత తారస్థాయి అందుకుంటుంది. తత్ఫలితంగా కోపంలో కాలయముణ్ణి తలదన్నినా తన్నవచ్చు. ఇక్కడ అసంభావ్యమనేదే లేదు. ●

తలెత్తి చూసేసరికి మనోరమ యథాపూర్వంగా అక్కడే నిల్చునివుంది. వన్నురుఝల్లు మన్నట్టయింది నీలగిరికి. ఆ ఆవేశమంతా వెళ్లగక్కితే ఏమౌతుందో పూర్వాపరాలు తరచి తెలుసుకున్నవాడు కనుక కొంతవరకూ తమాయించుకున్నాడు. అయినా బింకం వదలగూడదనుకుని మనోరమతో యిలా అన్నాడు.

“ఏమిటీ పొడుసోదంతా! వాణ్ణి అవతలికి తగలబడమని చెప్పు” అని మధ్య ఒకరు చెప్పే అవసరం లేకుండానే ఆ మాట బిచ్చగాడికి వినబడింది. వాడూ గొంతు హెచ్చించాడు. ఇక్కడ నిలబడితే లాభం లేదనుకుని తడుముకుంటూ గడపలు ఎక్కి గుమ్మంలోపల అడుగు పెట్టాడు.

ఇంక మనోరమ మాటాడేందుకే ప్రయత్నిస్తున్నదని కదులుతున్న ఆమె పెదవుల సాక్షిగా గ్రహించాడు నీలగిరి.

ఎందుకైనా మంచిది, ముష్టివాడిమీదనే విరుచుకు పడడం మేలనిపించిందతడికి. ఈ దాడిలో యెదటివ్యక్తిని కూడకట్టుకుని ఏకముఖంగా విజృంభించే హంగామాచేసి చూస్తే ఆమెకూ కొంత శాంతి లభించవచ్చు ననిపించింది–

“గడపదాటి ఇంట్లోకి వడొస్తున్నాడు పందివెధవ. బయటికి తగిలెయ్యి,”అన్నాడు. “పోరా! ఫో!!” అని అరుస్తూ కొడారి పోయిన చుట్టపీక వాడివైపుకే విసిరి కొట్టాడు. అది వెళ్లి వాడికాళ్ళముందర పడి నుసి రాలిపోయింది.

వాడింత మాత్రాన వెనక్కు తగ్గేఘటం కాదల్లేవుంది. చూసీ చూడనట్టు దాన్నొక కాలితో నెలరాచేస్తూ కర్రకుంకని ఆసరా జేసుకుని ముందుకు అడుగులు వేస్తున్నాడు.

తన మాట, చేష్ట-రెండూ కూడా వృథా అయిపోయేసరికి నీలగిరికి గంగ వెర్రులెత్తుకొచ్చింది. మొదటిమాటనే పునశ్చరణజేస్తూ మరింత బిగ్గరగా గర్జించాడు యీసారి. డాబా ప్రతిధ్వనించింది. ముష్టివాడు మెల్ల మెల్లగా ముందుకు సాగుతూనే వున్నాడు. ఈ తడవ అతడి రోషవీక్షణం మనోరమవైపు మళ్లింది. “వాణ్ణి అవతలకు తగిలెయ్యి!” అన్నాడు. మొదటంత ఊతంగానూ అతనినోట వెలువడిందీమాట. మనోరమ మౌనానికి భంగం కలుగబోతూవుంది. అతడి వంక చూసింది. ఆమె అంతస్సు తనవైపుకే మళ్లిందనుకున్నాడు నీలగిరి. ఉన్న శక్తినంతా వినియోగించి ఆ మాటనే గర్జించాడు.

“పంకజాక్షిని తల్చుకుని పది కాయితాలు వాడి మొహాన పారెయ్యరాదూ? ముందు వరసలో కూర్చున్న మొనగాళ్లుగా!”

“ఏమిటి వాగుడం తాను వాణ్ణి బయటికొక్కెట్టెయ్యమంటేను?”

“నేనూ ఆ సంగతే ఆలోచిస్తున్నా. మీరలా హతలాకుతల మైపోతారెందుకా” అని. ఏమిటీ మొండి సమాధానాలు? ఇవన్నీ వింటుంటే ఆమె చదువుకున్న వ్యక్తి కాదని ఎవరనుకుంటారు?—

“నే చెప్పేది వినబడుతోందా అసలు?” పురుషకారం ప్రయోగించిచూశాడు నీలగిరి.

“ఏమో...ఆ సంగతి నాకేం తెలుస్తుంది ఆ ముష్టివాణ్ణే అడగండి?” నీలగిరి అంతటివాడు కూడా మూడోవ్యక్తి యెదటనే ఇలాటి సమాధానాలు వినవలసివచ్చింది!

“ముష్టివెధవని కాదు నేనడిగేది. నిన్నే”

“నన్నా?...అడుగుతున్నారా?... మరోసారి చిత్తగించండి?”

“నే చెప్పేది వినబడుతుందా, లేదా? అని?”

“నాకూ సందేహంగానే వుందండీ. మీకు కనబడేది పంకజాక్షో, నేనా? అని.” ఎగిరెయెగిరే బంతికి ఈతముల్లు దిగినట్టయింది నీలగిరి పని.

అలాగే తడుముకుంటూ అరుగుదాకా వచ్చేశాడు ముష్టివాడు. వీళ్ల వాగ్వాదం యింతటితో వోకొలిక్కి వచ్చే సూచనయేదీ కనబడ్డం లేదు. ఇటువంటి క్లిష్టపరిస్థితిలో నే తన స్థానమేమిటో నిర్ణయం చేసుకోవాలనుకున్నాడు. అందుకు సాధనాంతరం ఆలోచించుకునే వున్నాడు కనుక చేత్తో తడుముకుంటూ అరుగుమీద వో మొత్తని కూచుని తన సహజధోరణిలోనే యిలా వుపక్రమించాడు.

“సావుకారుగారు ధర్మప్రభువు లండి. మీది చల్లనిచెయ్యి. కొల్లలుగా దానాలు చేస్తుందండి. మీ మనసు మల్లెపందిరండి!” పద్మాసనం వేసి తాపీగా నిశ్చింతగా కూర్చుండిపోయాడు.

నీలగిరికి ఇంతవరకూ ముష్టివాడిమీద వున్న కావేషమంతా మరొక వ్యక్తిమీదకు మళ్లింది. ఆమె ఎదట నిలబడివున్న మనోరమ.

పగ తీర్చుకునే పాములా బుసలు విడుస్తున్నాడు నీలగిరి. వాడవలసిన పదజాలమంతా నెమరుకొచ్చేవుంది. ఈ రేడు తరాల మధ్య యెవ్వర్నీ క్షమించి వదలి వెయ్యవలసిన అవసరం అతడి కేమీ లేదు. ముందుగా అతగాడి వాగ్బాణాలకు గురి అయింది, మనోరమ తండ్రి, సావుకారు కొండయ్యగారు.

ఆయనది ఆ వూరే. అందులో పెద్ద మోతుబరు. ఇద్దరు కూతుళ్లు తప్ప ఆయనకు వేరే సంతానమూ లేదు. ఉన్న పొలం చెరి సగమూ వ్రాసియిచ్చేదేనని నీలగిరికి తెలుసు, ఆ సంగతి లోకానికీ తెలుసు. పైగా నీలగిరికి ఒక వేలు విడిచిన మేనమామ వరస కూడా అవుతాడు కొండయ్యగారు. ఏమైనా మామగారు కనుక ఆయనవిషయంలో ఒంటికాలిమీద లేవడానికి ఎలాటి జంకూ గొంకూ అవసరం లేదు.

మనోరమ గొప్పింటి కోడలైనా వొక్కనాడు కూడా భర్తమీద ఆధారపడి వుండలేదు. ఎప్పుడు ఏది కావాలన్నా, కుంకం భరిణా కాటుకాయి దగ్గర్నుంచీ, పుట్టింటివారి నడిగే తెచ్చుకుంటుంది. ఆమెమటుకు ఆమె స్వతంత్రురాలనే చెప్పాలి.


నపుంసకతైలం

అంగ, నరములు బలహీనతచెంది చిన్నదైన, తిగ్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.

1 సీసా రూ. 10/ వి. పి. రూ 1-0-0.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్
మలకపేట బిల్డింగ్స్,
హైద్రాబాద్, దక్కన్.

ఒకళ్లను చూసి (భర్తను సైతం) ఒదిగి వొదిగి ఉండాల్సిన అవసరం ఆమెకు లేదు.

పెద్దక్కలాగే తనూ పుట్టింటిదగ్గిర ఉండి పోవాలని ఎన్నో యెత్తులు వేసింది. కాని నీలగిరే అందుకు అభ్యంతరం చెప్పాడు. ఇంచుమించుగా ఆయనతో దీటైన వ్యక్తి ఇల్లరికంవున్నాడంటే మొన్నాడు తలెత్తుకు తిరిగే అవకాశం వుంటుందా? ఇష్టంవచ్చిన క్షణంలో ఆవిడ పుట్టినింటదగ్గిరకు వెళ్లి వాలే పరతుమీదనే తీసుకొచ్చుకున్నాడు. ఇదంతా గత చరిత్ర- ఈ మధ్యనించే, అంటే ఆరునెల్లనించి మామగారి మాటంటే మండిపడిపోతున్నాడు నీలగిరి. దానికి కారణం యిది- కొండయ్యగారి ఆస్తిలో సగంవంతు తన భార్యపేర వ్రాయమని నీలగిరి పట్టుదల. తను పూర్తిగా అల్లుగడి గేసుకోలేదనీ, తనకు పుత్రోత్సవం జరిగే ఘడియ ఏనాటికైనా దాపురించవచ్చునీ, ఈ ఆస్తి విభాగం తన అనంతరం జరగవల సిన కార్యమేనని ఖండితంగా చెప్పివేశాడు కొండయ్యగారు. అప్పణ్ణించీ యీ కావేషం యిలా పెరిగి పెద్దదౌతూనే వున్నది. సమయము వచ్చినప్పుడు ఝూడించెయ్యాలని పొంచి కూర్చున్న వాళ్లల్లో వొకడు నీలగిరి. అయినా అంతటి సాహసానికి అదను దొరక లేదు. అదెలా పరిణమిస్తుందోనని తటపటా యిస్తూ వచ్చాడు. ఇప్పుడు ఆ తెంపు ఎలా కలిగిందో యెవ్వరికీ చెప్ప తరంకాదు.

ముష్టివాడు వల్లించే స్తుతిపాఠాలు ఎక్కువయినయ్. నీలగిరిలో వున్న బలహీనత వాడెరగనిది కాదు. అతణ్ణి వశం చేసుకోగల ఆయుధం బయటపెట్టేశాడు.

ఏదైనా కాలక్షేపంలాటిది యేర్పాటు కావాలని యీవరకే అనుకునివున్న నీలగిరికి వాడి మాటలమీద గురి ఏర్పడింది. వాడి దీనావస్థను చూసేసరికీ వాడిమీద అనుకంప కూడా కలిగింది.

"సరేలే, వూరికే కేక పెట్టకు. అక్కడ పడి వుండు." అన్నాడు.

అదే తడవుగా ముష్టివాడు మరింత తార స్థాయి అందుకున్నాడు.

"చిత్తం. చిత్తం. దయ చేయించండి! షావుకారి భవిష్యత్తు అరచేతిగీతల్లో చూపించేస్తాను...అరే డింభకా! మంత్రదండం తియ్యరా! జమీందార్ల జాతకాలెన్నో జమాయించి చెప్పిందిరా యిది. పలకమనరా! పాటిదిబ్బల కాడ వోలేరమ్మని-" అతడి వాగ్ధోరణి ఇలా సాగిపోతూనే వున్నది. నీలగిరి యెంతవరకూ మాట్లాడి వదిలాడో అక్కడే లంకించుకున్నాడు.

"ఏమంత కొవ్వెక్కిందా, మాట వినబడకుండా?"

"అబ్బా...అవన్నీ మాకెందుకు లెండి? ఏవో నాలుగు మెతుకులు తిని ఈ పలాన బతకనియ్యండి!" మనోరమ నిండుకుండలా నిలబడి వున్నది.

"నాయనొకడు దొంగసారా బట్టీ పెట్టించి కైపెక్కి ఒళ్లు తెలియకుండా పడి వున్నాడు. నీకూ అదే పట్టుకున్నట్టుంది. కళ్లల్లో నిషాదిగుతుంది జాగ్రత్త." కుర్చీలో నించి ఉప్పెనగా లేచి ముష్టివాడి ముందుకు నడిచి వెడుతున్నాడు నీలగిరి. మనోరమ అతని వెంటనే వస్తోంది.

"ఎందుకు అనవసరంగా నోరు చేసుకుంటారు? మా నాయన్ను వేలెత్తి చూపగలిగిన పెద్దమనుషులు తేరేం జేస్తున్నారో ఆలోచించుకోరేం? ధాన్యం కొట్లల్లో కంఠంలోతున గాదెలు తవ్వించి వడ్లు నింపి సిమెంటు చేయించారే! గవర్నమెంటు వాళ్లకి మీరిచ్చిన లెక్కలన్నీ యెంత నిజాయితీగా వున్నయ్? అవును మరి. కుక్క దాలిగుంటలో పడుకున్నంతసేపూ..."

"ఛీ నోరుముయ్యి! అసలు నీ జాతే అంత తిన్నయింటి వాసాలు లెక్కపెట్టుతుంది. నాసొంతవిషయాన్ని గురించి మాట్లాడొద్దని లక్షా తొంభైసార్లు చెప్పాను. ఈసారి నోరెత్తావంటే..."

"తగ్గండి కాస్త. ముష్టివధవముందర ఎందుకింత ప్రతాపం? నాకు తెలియకుండా మీ సొంతవిషయా లేమున్నయ్యంట!"

"మళ్లీ నోరెత్తితే మర్యాద దక్కించుకోలేవు. ఏమనుకున్నావో..."

"నా మర్యాద సంగతి మీకే పట్టింది. అవును మరి మీరుసామాన్యులా? పద్మనాభం పోకిరీవధవని ప్రచారం చేసి ఊళ్లోనించి వెళ్లగొట్టించేశారు. మా నాయన్ను వేలెత్తి చూపించొచ్చారు. మీరుచేసిన ఘనకార్యాలు ఒకటా, రెండా? వియ్యాన్న ఇప్పటికీ అలో లక్షణాఅని అఘోరిస్తున్నారు కదా. ఇంకా యెందరో... దేనికి చెప్తాగానీ? అమ్మ పుట్టిల్లు మేనమామ దగ్గిరా దాచేది? మన లోమాట పద్మనాభం సంగతి పైపనే చూచవగానే ఎందుకంత గాభరా పడ్డారు? వాడెక్కడో యెవరో పెట్టుకుంటే మీకెందుకింత ఖంగారు? గుమ్మడికాయ

(20-వ పేజీ చూడండి)

శ్రీ అంబాళ్
అఫీసర్స్ నస్యము




! తులముటన్నులలో అన్ని చోట్ల దొరుకును
శ్రీ అంబాళ్ అండు కంపెనీ,
తపాలు పెట్టె నెం. 8. మదరాసు.

సీత: ఇదేమిటి నాయనా! పాదాలు పట్టుకుంటావు. ఏమంత పెద్దవుపకారం చేశాననీ! ఆకలైతే అన్నం పెట్టాను. ఆకలేసేవారికే అన్నంగాని కడుపునిండినవారి కెందుకూ! ఇంతేనా. నా పిల్లల కోకలైతే పెట్టుకోనూ. విడిచిపెట్టు పాదాలు విడిచిపెట్టు నాయనా.

వ్యక్తి: అమ్మా యీ పరగణాకు నేను జమీందారుని.

సీత: అయ్యో! అయ్యో! రెడ్డిప్రభువులా తండ్రీ!

వ్యక్తి: తల్లీ! అపచారం చేశాను. నీ అన్నప్రదానాన్ని గురించి లోకమంతా చెప్పుకుంటున్నా, అనుమానించి పరీక్షింతామని వచ్చాను. క్షమించు. చాలా శ్రమ పెట్టాను. మీరు మీ తరతరాలవరకు ఇలాగే అన్నప్రదానం చేసేందుకు డొక్కా సీతమ్మగారి అగ్రహారం అనే పేరుతో యీ వూరు ఇచ్చేస్తున్నాను. నీవు సాక్షాత్తు అన్నపూర్ణాదేవివి. నీవంటి జగన్మాతలు నా పరగణాలో వుండబట్టే పరగణా అంతా సుభిక్షంగా వుంది.

సీత: నాయనా! మా కెందుకూ అగ్రహారాలు. వాడిచ్చింది, వాడికే పెడుతున్నాం. దీన్నికూడా ఆ ఏలినవాడికే అర్పిస్తాను.

వ్యక్తి: మహారాజులని బిరుదులు పెట్టుకున్నవారెందుకు తల్లీ—నీవంటి లోకమాత ఒక్కతుంటే చాలదూ! ఆకలిమంట చల్లార్చటానికి. అదిగో ఆ భైరాగులు మఠంలో ఏంపాడుకుంటున్నారో వినమ్మ విను.

[దూరాన భైరాగుల మఠంలోనుంచి గేయం.]

ఎన్ని దానాలైన—అన్నదానంబోన
ఇన్ని నిష్ఠలు జపాలెందుకో గురుడ
పట్టెడన్నము పెట్టి బ్రతికించు సీతమ్మ
అట్టి తల్లికి సాటి యగువారెగురుడా
రాజులంతా పోతరాజులా తింటారు
రోజంత సాధువులూ రోదింతురు గురుడా
డొక్కవారిలోవన్నె కెక్కినా సీతమ్మ
ఒక్కతే మనకెల్ల దిక్కురా గురుడ. ★

# ఒక్క గంట

(11-వ పేజీ తరువాయి)

దొంగ ఎవరంటే బుజాలు తడుముకున్నాట్ట!”

“ఇదుగో నువు ఏమిటో అనుకుంటున్నట్టున్నావ్ నీడితల్లో జేజెమ్మలు దిగిరావాలి నా సంగతి ఆమూకీ తియ్యడానికి.”

“ఏమైనా మీరు చేసిన పనికి వాడి కడుపులో మండుతూనే వుంటుంది కదూ?”

“మండిమారణం గావాల్సిందే గానీ, వాణ్ణి పుర మేసినా యీ గెడ్డమీద అడుగెట్టలేడు.”

ముష్టివాడి ముందుకు వచ్చి గజం దూరంలో కూర్చున్నాడు నీలగిరి. వాడి ధోరణి యథాపూర్వంగా సాగిపోతూనే వుంది. నీలగిరి చెయి చాచాడు. మంత్రదండంతో అరచేతి రేఖలు నిర్దేశిస్తూ, భవిష్యత్తుకు గాలం వేసి వెనక్కు-వర్తమానంలోకి, పడలాగుతున్నాడు ముష్టివాడు. తలవని తలంపుగా యీ కాలక్షేపం యేర్పాటయినందుకు సంగతి సందర్భాలన్నీ స్థిమితంగా కూచుని అడిగి తెలుసుకోవాలనుకున్నాడు నీలగిరి. ఎన్నిమార్లు కసిరికొట్టినా ఆమె వెనక్కు తగ్గలేదు. మాట తోచుకోనివ్వదు ప్రతి మాటకూ యతి అంటే ప్రతి, అంటూ కూర్చుంది.

“ఒక్క దెబ్బకి రెండు పిట్టలు పడ్డయ్. సాధనజేశారు షావుకార్లు, భవిష్యత్తు అరచేతులో వుంది. ఇప్పుడే చిటికెలో తేలిపోతుంది. ఒక్క దెబ్బకి రెండు పిట్టలు పడ్డయ్” అంటూ ముష్టివాడి ధోరణి అనర్గళంగా సాగిపోతున్నది.

“అబ్బ, షావుకారుగారికి పెళ్ళాలెందరమ్మా?” మనోరమ అడిగిన మాటతో తల తిరిగిపోయినట్టయింది నీలగిరికి. మొహం వెలవెలబారింది. అతడి నోటివెంట మాట రాకముందే ముష్టివాడందుకున్నాడు—

“అనగూడదండి, అనగూడదండి, గొప్పింటికోడళ్లు, కులంగల పడుచులు-అనగూడదండి” అంటూ ముక్కుమీద వేలేసుకుని తప్పు అభినయిస్తూ ఆ ప్రశ్ననుంచి వారింప జూశాడు మనోరమను.

“పోనీ...షావుకారుగారికి యెవరిమీదనైనా మనసున్నదేమో చెప్పగలవా?” అదే ప్రశ్న మరోకతీరుగా అడిగేసరికి పళ్లుపటపట కొరికాడు నీలగిరి.

“అయ్యయ్యయ్యో-నిప్పంటోరండి, నీలగిరిగారండి, ఆడితప్పరండి, ఆదికాలపు ప్రభువులండి” అంటూ గర్వసూచకంగా గడ్డం సవరించుకున్నాడు ముష్టివాడు.

“అవున్లే నువ్వు నిజమే చెప్పావ్. ఎవరైకన్నా మాటయిస్తే అది చెల్లించుకునేదాకా నిద్రపట్టదు కామూ?” నువ్వెంతా అని లెక్ఖజెయ్యని వైఖరిలో నీలగిరి మొహం వంక జూసింది మనోరమ.

“తప్పు తప్పండి. ఒప్పులు జెల్లించాలండి. మంచిమాట లాడాలండి. కంచే చేను మేస్తే కాపరం సాగదండి. మరింత హెచ్చుస్థాయిలో వున్నత భావాలను ప్రకటించడం మొదలెట్టాడు ముష్టివాడు.

“షావుకారు బాసజేశారండి; భాగ్యలక్ష్మి పరుగెత్తుకొస్తోందండి!”

“పొద్దున్నేగా పరుగెత్తింది మళ్ళీ యెప్పుడొస్తుంది నాయనా?” ప్రతిమాటకీ పెడర్థం తీస్తున్నది మనోరమ. ముష్టివాడిలో యెన్నడూలేని ఉత్సాహమూ ధైర్యమూ ఉదయించినట్టున్నయ్. ఇద్దరూ కలిసి తనను మాట్లాడనీయకపోయేసరికి “చావండి!!” అని కచ్చగా అరిచేసి అక్కణ్ణించి లేచి పోబోతున్నాడు నీలగిరి. ముష్టివాడు తడుముతున్నట్టు నటిస్తూ దగ్గరసాజరిగి అతగాడి చెయి పట్టుకున్నాడు.

“ఆ గండాగండి షావుకారుగారండి! అమ్మగారు నాటకమాడుతున్నారండి; నిదానించాలండి నిజం నిలకడమీద తేలుతుందండి!” అని చెప్పుకోపోతున్నాడు.

“మీ దేవసనూతుంది!” అని చెయి విదిలించి కొట్టాడు నీలగిరి. అయినా వదలలేదు ముష్టివాడు. వదిలించుకో పోవడానికి పెనుగులాడుతున్నాడు నీలగిరి.

“కోపం పడకూడదండి తాపం మంచిది కాదండి! ప్రతాపుణ్ణి తలుచుకోవాలండి, పంతాలు పారిపోవాలండి, నిజం చెప్పాలండి, నాటక మాడకూడదండి, మంత్రదండం మహిమజూపుతుందండి!” ముష్టివాడి మాటకు అడ్డువచ్చి మనోరమ ఇలాఅన్నది—

“అన్నట్టు మరిచేపోయా, తగిలెయ్యమన్నారు కాదూ, చీపురుకట్ట సిద్ధంజేసే వుంచా. తీసుకొస్తానుండండి” అంటూ లోనికి వెళ్లబోతూ వుంది. ముష్టివాడు వికటాట్టహాసం జేశాడు. ఆమె ఉలికిపడింది.

“చాల్లే చెయివొదులు!” అని బిగ్గరగా అరిచాడు నీలగిరి.

“నాటక మాడకూడదండి. నిజం తేలిందండి, పాలల్లో నీళ్లు కలిశాయండి.”

“నీ పిండాకూడు కలిశాయ్. చెయివొదులు!” అని గదమాయించాడు నీలగిరి.

“నిలబడండిసార్!” ముష్టివాడి కంఠస్వరంలో మార్పు వచ్చింది. “జాతకం వినండి! ద్రోహం జరిగింది, మీకు దాహం యెక్కువయింది. దేశం మోహంలో పడిందనుకుంటున్నారు. నాటకమాడి కొటకం తెప్పించారండి. వేషం విప్పేస్తానండి, నిజం తేలుతుందండి!-ఇదివొక నాటకమే సార్!” అంటూ ఒక్క వూపులో గడ్డంతోసహా నెత్తిన ఉన్నజుట్టు ఊడబెరికేశాడు.

“నాటకం సార్...అంటూంటే అతని పెదవులమీద విజయసూచకంగా చిరునవ్వు చిందులాడింది.

“పెద్దిగాడు!!” అంటూ పెద్దపెట్టున ఒండ్రపెట్టాడు నీలగిరి. ఆ ప్రతిధ్వనికి డాబా దద్దరిల్లినట్టయింది.

గదిలోవున్న గడియారం తాపీగా, తొందర తెలియనట్టుగా నాలుగు గంటలు కొట్టింది. నిదానంగా నడిచిపోతోంది. ★